ఐఫోన్ 16 ఆగయా!
ప్రారంభ ధర రూ. 799 డాలర్లు
› 8



మన రాష్ట్రం మన పత్రిక
# నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మంగళవారం TUESDAY 10.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 76 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

మంగళవారం, సూర్యోదయం: 6-03, సూర్యాస్తమయం: 6-22. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: సప్తమి రాత్రి 11-12 వరకు. నక్షత్రం: అనురాధ రాత్రి 8-03 వరకు. వర్జ్యం: రాత్రి 1-59 నుంచి రాత్రి 3-40 వరకు. రాహుకాలం: పగలు 3-16 నుంచి సాయంత్రం 4-49 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-31 నుంచి ఉదయం 9-20 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-02 నుంచి రాత్రి 11-49 వరకు. అమృతకాలం: ఉదయం 8-48 నుంచి ఉదయం 10-32 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

# మీరు తేలుస్తరా.. మేం తేల్చాలా?

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు

అనర్హత పిటిషన్లపై స్పీకర్ స్పందించనప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు ఉత్తర్వులు జారీ చేయవచ్చునా? లేదా? అన్నదే మా తీర్పు ప్రధాన అంశం. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ సహేతుకమైన సమయంలో నిర్ణయం తీసుకోవడం అన్న అంశం న్యాయసమీక్షకు లోబడి ఉంటుంది. నిర్ణీత సమయంలోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలన్న పిటిషనర్ల వాదన సరికాదనలేం. ఎందుకంటే స్పీకర్ నిష్క్రియాపరత్వాన్ని, నిర్ణయం తీసుకోకుండా జాప్యం చేయడాన్ని ఎంతకాలం ఉపేక్షించాలన్న ప్రశ్న తలెత్తుతున్నది.

సాంకేతిక కారణాలని చెప్పి పిటిషన్‌ను కొట్టివేయడం వల్ల న్యాయం చేసినట్టు కానేకాదు. ప్రతి రాజ్యాంగ వ్యవస్థ ప్రజాస్వామ్యం, రాజ్యాంగ ప్రమాణాలు, నైతికతలకు కట్టుబడి ఉండాల్సిందే.. కాలయాపన వల్ల న్యాయం దక్కని పరిస్థితులు ఉండకూడదు. నిష్క్రియాపరత్వంపై న్యాయసమీక్షకు ఎంతకాలం వేచి ఉండాలన్నది కూడా ప్రశ్నే. చట్టసభ గడువు ఐదేండ్లు. సభ గడువు ముగిసేదాకా స్పీకర్ మౌనంగా ఉంటే కోర్టులు చేతులు కట్టుకొని కూర్చోవు. అదే జరిగితే రాజ్యాంగ నిబంధనలకు, ప్రజాస్వామ్య సూత్రాలకు అర్థం లేనట్టే అవుతుంది.

అన్ని కేసుల్లోనూ భిన్నమైన వాదనలు ఉంటాయి. వాటిని వదిలేయడానికి వీల్లేదు.. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో బాధితుల పక్షం నుంచి పరిశీలిస్తూ విషయం తీవ్రతను అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఆ విధంగా ఈ కేసులో చేశాం. కిహోటో హోలోహాన్ కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు మేరకు న్యాయపరమైన క్రమశిక్షణను అనుసరించాలి.. కీశం మేఘాచంద్రసింగ్ కేసులో నిర్దిష్ట గడువులోగా అనర్హత పిటిషన్లపై తేల్చాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుతో విభేదించబోము. 141వ అధికరణ ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు చట్టమే, దానికి కట్టుబడి ఉండాల్సిందే.



నాలుగు వారాలే గడువు



జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి


పిటిషన్లను వెంటనే స్పీకర్ ముందుంచాలి
వాటిపై విచారణకు షెడ్యూల్ రూపొందించాలి
వివరాల నివేదికను రిజిస్ట్రార్‌కు నివేదించాలి
లేదంటే మేమే సుమోటోగా విచారణ జరిపి తీర్పిస్తాం
సభ గడువు ముగిసేదాకా స్పీకర్ మౌనంగా ఉంటే..
ఆ ఐదేండ్లూ కోర్టులు చేతులు కట్టుకొని కూర్చోలేవు
ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో హైకోర్టు కీలక తీర్పు
అసెంబ్లీ సెక్రటరీకి ఆదేశాలు జారీచేసిన ధర్మాసనం
బీఆర్ఎస్ నేతలు కౌశిక్, వివేకానంద పిటిషన్లపై తీర్పు

### కోర్టు తీర్పులోని కీలక అంశాలు

- ఫిరాయింపు పిటిషన్ ఫైళ్లను అసెంబ్లీ కార్యదర్శి తక్షణం స్పీకర్ ముందుంచాలి.
- ఎప్పుడు విచారిస్తారన్న షెడ్యూల్‌ను 4 వారాల్లోగా నిర్ణయించాలి.
- ఆ షెడ్యూల్‌ను హైకోర్టు రిజిస్ట్రీకి తెలియజేయాలి
- లేకపోతే కోర్టే సుమోటోగా విచారణ చేపట్టి ఆదేశాలు ఇస్తుంది
- మణిపూర్ కేసులో సుప్రీంకోర్టు తీర్పే మాకు ప్రామాణికం.

### పార్టీ మారిన ఎమ్మెల్యేలు

1) కడియం శ్రీహరి (స్టేషన్‌ఘన్‌పూర్)
2) తెల్లం వెంకట్రావు (భద్రాచలం)
3) దానం నాగేందర్ (ఖైరతాబాద్)
4) అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి)
5) పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బాన్సువాడ)
6) గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు)
7) బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి (గద్వాల)
8) ప్రకాశ్‌గౌడ్ (రాజేంద్రనగర్)
9) కాలె యాదయ్య (చేవెళ్ల)
10) డాక్టర్ సంజయ్ (జగిత్యాల)



హైదరాబాద్, సెప్టెంబర్ 9 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్లపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. రాజ్యాంగపరమైన ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసేందుకు కోర్టుకు అవకాశం లేనందున.. అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీ చేస్తున్నట్టు తెలిపింది. అనర్హత పిటిషన్లను వెంటనే స్పీకర్ ముందు ఉంచాలని ఆదేశించింది. నాలుగు వారాల వ్యవధిలో విచారణ షెడ్యూల్‌ను ప్రకటించాలని స్పష్టం చేసింది. ఆ వివరాల నివేదికను హైకోర్టు రిజిస్ట్రార్ (జ్యుడీషియల్)కు నివేదించాలని పేర్కొన్నది. సంబంధితులు నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే ఈ వ్యవహారాన్ని తామే సుమోటోగా కోర్టులో దాఖలైన వ్యాజ్యాలపై తిరిగి విచారణ చేపట్టి తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని తేల్చిచెప్పింది. బీఆర్ఎస్ తరఫున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావుపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద ఈ ఏడాది ఏప్రిల్ 24న హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, మరొకరు వేర్వేరుగా రెండు వ్యాజ్యాలను దాఖలు చేశారు. వీటిపై హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి.. గత నెల 10న తీర్పును రిజర్వు › 2వ పేజీలో

### 'ఫిరాయింపు' సీట్లలో ఉపఎన్నికలు



ఫిరాయింపులను ప్రోత్సహించిన కాంగ్రెస్ పార్టీకి న్యాయస్థానంలో, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నం. పార్టీ ఫిరాయింపులను అరికట్టేందుకు కఠిన చట్టం తెస్తామని ఎన్నికల సందర్భంగా మాట ఇచ్చిన కాంగ్రెస్ ఆ తర్వాత ఫిరాయింపులను ప్రోత్సహించింది. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడమంటే నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజలను మోసం చేయడమే. పార్టీ ఫిరాయింపుల విషయంలో ఫిర్యాదు అందిన మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ స్పీకర్ లెక్కచేయకపోవటం దురదృష్టకరం. పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయం. -కేటీఆర్

### హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నం



పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. తీర్పునకు అనుగుణంగా స్పీకర్ 4 వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతారని ఆశిస్తున్నాం. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు లాంటిది.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ఖాయమని హైకోర్టు తీర్పుతో తేలిపోయింది. -హరీశ్‌రావు



ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఫిరాయింపు ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ పదవి

### ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నామినేట్ చేయకపోయినా అరికెపూడి గాంధీ నియామకం

**చరిత్రలో తొలిసారి అధికార పార్టీ వ్యక్తికి పీఏసీ చైర్మన్ పదవి**

హైదరాబాద్, సెప్టెంబర్ 9(నమస్తే తెలంగాణ): ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ పదవిని బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి కట్టబెట్టడం తీవ్ర వివాదాస్పదమైంది. అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నదని, గతంలో ఎన్నడూలేనివిధంగా సభా సంప్రదాయాలు, సభా మర్యాదలు, సభా నియమావళిని పట్టించుకోకుండా అరికెపూడి గాంధీని పీఏసీ చైర్మన్‌గా నియమించిందని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఆరోపిస్తున్నది. శాసనసభ నియమాల పట్ల అవగాహన ఉన్నవారు, రాజ్యాంగ నిపుణులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. రాష్ట్ర శాసనసభలో మూడు కమిటీలు ఆర్థికపరమైన అంశాలకు సంబంధించినవి ఉంటాయి. వీటిలో ప్రధానమైనది ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ). దీనికి తొమ్మిది మంది సభ్యులను శాసనసభ ఎన్నుకుంటుంది. పార్టీలకు ఉండే బలాబలాలను బట్టి పీఏసీలో స్థానాలు దక్కుతాయి. చైర్మన్ పదవిని ప్రధాన ప్రతిపక్షానికి ఇస్తారు. ఇది శాసనసభ నియమావళిలోనే ఉంటుంది. అయితే, శాసనసభ నియమావళిని, పార్లమెంటరీ వ్యవస్థ స్ఫూర్తిని దెబ్బతీసేలా తొలిసారి అధికార పార్టీలో చేరిన ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చారు. ఇలా చేయడం బహుశా దేశంలోనే తొలిసారి. పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా దక్కని సందర్భంలో కూడా పీఏసీ చైర్మన్ పదవిని ప్రతిపక్షంలో అతిపెద్ద పార్టీగా గుర్తించి ఆ పార్టీ నామినేట్ చేసినవారికి ఇచ్చారు. కానీ, మన రాష్ట్రంలో మాత్రం ప్రతిపక్ష హోదా ఉండి, ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పార్టీ సిఫార్సు చేసిన, పార్టీ తరఫున నామినేషన్ వేసిన వ్యక్తిని కాదని అధికార పార్టీలో చేరిన ఫిరాయింపు ఎమ్మెల్యేకు పీఏసీ చైర్మన్ పదవిని కట్టబెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం › 3వ పేజీలో

## మూడు రోజులు భారీ వర్షాలు


పూరీ వద్ద తీరం దాటిన వాయుగుండం
పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ › 12

## వట్‌పల్లి ఎస్సై లక్ష్మణ్ సస్పెన్షన్

నమస్తే తెలంగాణ కథనానికి స్పందన › 11

## డీఎస్సీ ఫైనల్ 'కీ'లోనూ తప్పులు! › 12

డీఎస్‌ఈ కార్యాలయానికి బాధితుల క్యూ
రివైజ్డ్ 'కీ' విడుదల చేయాలని డిమాండ్
సవరించి న్యాయం చేయాలి: అభ్యర్థులు




• పెంట్లవెల్లిలో జీరో మాఫీ..



**499 మందిలో ఏ ఒక్కరికీ వర్తించలేదు**
**సొసైటీ ఎదుట రైతుల బైఠాయింపు**


నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి సింగిల్‌విండోలో 499 మంది రైతులు రుణాలు తీసుకుంటే ఏ ఒక్కరికీ మాఫీ కాలేదని రైతులు వాపోయారు. మూడు విడతల్లో ఒక్క రైతుకు కూడా మాఫీ కాకపోవడం గమనార్హం. వినతులిచ్చినా, కార్యాలయం చుట్టూ తిరిగినా నెలరోజులుగా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో సోమవారం రైతులు పీఏసీఎస్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ నిరసనలో విండో చైర్మన్ విజయరామారావు, బీఆర్ఎస్ నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు. - పెంట్లవెల్లి

## నీట మునిగినా.. నిమ్మకు నీరెత్తినట్టు



**కరెంటు కనెక్షన్‌కు పైసలియ్యని సర్కార్**
- వట్టెం పంప్‌హౌస్ డీవాటరింగ్ పనులు నిలిపివేత
- 2 సొరంగాల్లో 26 లక్షల క్యూబిక్ మీటర్ల నీరు
- పంప్‌హౌస్‌లో మరో 6 లక్షల క్యూబిక్ మీటర్లు
- ప్రభుత్వం నిధులిస్తేనే పునరుద్ధరణ పనులు
- ఒక్కో విద్యుత్తు కనెక్షన్‌కు రూ.62 కోట్లు అవసరం

హైదరాబాద్, సెప్టెంబర్ 9 (నమస్తే తెలంగాణ): పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న వట్టెం రిజర్వాయర్ పంప్‌హౌస్ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నీట మునిగిపోయింది. ప్రస్తుతం ఆ నీటిని తోడివేసే పనులు చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నప్పటికీ నిధుల లేమి ఆటంకంగా మారింది. విద్యుత్తు కనెక్షన్ సంబంధించిన నిధులను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో డీవాటరింగ్ పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయినట్టు › 12వ పేజీలో




హైదరాబాద్‌లోని లలితకళా తోరణంలో ఐఐహెచ్‌టీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఐహెచ్‌టీ విద్యార్థినికి రూ. 2,500 ప్రోత్సాహకాన్ని అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

## చేనేత రుణాలు మాఫీ చేస్తం

- బతుకమ్మ చీరెల బకాయిలు రూ.290 కోట్లు విడుదల
- మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరెలు
- ఐఐహెచ్‌టీ ఏర్పాటు చేసి కొండా లక్ష్మణ్ పేరు పెడతాం

సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన › 11

## మరో ఆటోడ్రైవర్ ఆత్మహత్య



- అప్పుల బాధలు భరించలేక మనస్తాపం
- అడవిలో చెట్టుకు ఉరేసుకొని బలవన్మరణం
- యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 9: అప్పుల బాధలు భరించలేక మరో ఆటోడ్రైవర్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో జరిగింది. స్థానిక బీసీ కాలనీకి చెందిన రావుల నగేశ్ (32) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కొన్ని రోజులుగా ఆటోకు సరిగ్గా గిరాకీ లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఆటో ఫైనాన్స్ కిస్తీలు కట్టలేకపోతున్నాడు. అలాగే సమభావన సంఘంలో తన భార్య తీసుకున్న రుణం బకాయి చెల్లించడం లేదు. ఇలా ఆర్థిక › 10వ పేజీలో

## పంచాయతీ కార్మికుడి ఆత్మహత్యాయత్నం



• 3 నెలల వేతనం రాకపోవడంతో మనస్తాపం

బిజినేపల్లి, సెప్టెంబర్ 9 : వేతనాలు ఇవ్వడం లేదన్న మనస్తాపంతో ఓ గ్రామ పంచాయతీ కార్మికుడు ఆత్మహత్యకు ప్రయత్నించాడు. ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. బిజినేపల్లి మండలం అల్లీపూర్‌కు చెందిన బాలపీరు కొన్నేళ్లుగా గ్రామ పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు.. సోమవారం కార్మికులందరికీ వేతనాలు అందించిన కార్యదర్శి దివ్య.. తనకు మాత్రం మూడు నెలలుగా జీతం ఇవ్వలేదని పంచాయతీ కార్మికుడు బాలపీరు మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో కార్యాలయంలో ఉన్న గడ్డిమందు తాగాడు. గమనించిన తోటి కార్మికులు జిల్లా దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై 'నమస్తే' వివరణ కోరేందుకు ఫోన్ చేయగా పంచాయతీ కార్యదర్శి దివ్య అందుబాటులోకి రాలేదు.

## ఇంజినీరింగ్ సీట్ల పెంపునకు అనుమతి

మాప్ అప్ కౌన్సెలింగ్ జరపాలన్న హైకోర్టు › 3
ప్రవేశాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని వెల్లడి